**A**

**CCE RF/RR/ PF/PR**

ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ,
ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

**KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD,**
**MALLESHWARAM, BENGALURU – 560 003**

ಮಾರ್ಚ್/ಏಪ್ರಿಲ್ 2025 ರ ಪರೀಕ್ಷೆ - 1

**MARCH/APRIL 2025 EXAMINATION - 1**

ಮಾದರಿ ಉತ್ತರಗಳು

**MODEL ANSWERS**

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L** CODE NO. : **04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

# Subject : First Language — TELUGU

(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ)
(**Regular Fresh / Regular Repeater / Private Fresh / Private Repeater**)

ದಿನಾಂಕ : 21. 03. 2025 ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100

**Date : 21. 03. 2025 ]** **[ Max. Marks : 100**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| **I.** | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | **6 × 1 = 6** |
| 1. | మహోపకారం — ఇది ఈ సంధియగును<br>(ఎ) గుణ సంధి (బి) సవర్ణదీర్ఘ సంధి<br>(సి) వృద్ధి సంధి (డి) యణాదేశ సంధి<br>*జవాబు :* (ఎ) గుణ సంధి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|

2. చదువు సంధ్యలు — ఇది ఈ సమాసమగును

(ఎ) ద్విగు సమాసం (బి) తత్పురుష సమాసం

(సి) ద్వంద్వ సమాసం (డి) కర్మధారయ సమాసం

***జవాబు :*** (సి) ద్వంద్వ సమాసం

3. వలనన్, కంటెన్, పట్టి, పట్టెన్ — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయములు

(ఎ) ద్వితీయా విభక్తి (బి) తృతీయా విభక్తి

(సి) చతుర్థీ విభక్తి (డి) పంచమీ విభక్తి

***జవాబు :*** (డి) పంచమీ విభక్తి

4. ఆ, ఈ, ఏలను ఇలాపిలుస్తారు

(ఎ) గుణము (బి) యణ్ణులు

(సి) త్రికములు (డి) వృద్ధులు

***జవాబు :*** (సి) త్రికములు

5. పసుపు, నలుపు, మలుపు, తెలుపు – ఇందలి గుంపుకు చెందని పదం

(ఎ) పసుపు (బి) నలుపు

(సి) తెలుపు (డి) మలుపు

***జవాబు :*** (డి) మలుపు

6. తనూజ – ఇది ఈ గణమగును

(ఎ) 'జ' గణం (బి) 'న' గణం

(సి) 'భ' గణం (డి) 'మ' గణం

***జవాబు :*** (ఎ) 'జ' గణం

**II.** **కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు)** **4 × 1 = 4**

7. నామవాచకం : పేర్లను తెలుపును :: క్రియ : ......................... .

***జవాబు :*** పనిని తెలుపును

8. సరసి : సరస్సు :: వేడుక : ......................... .

***జవాబు :*** వేడ్క

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 9. | గౌరవం : గారవం :: పుణ్యం : ......................... .<br>**జవాబు :** పున్నెం | |
| 10. | ఉత్తమం × అధమం :: ధర్మం × ......................... .<br>**జవాబు :** అధర్మం | |
| **III.** | **ఒక వాక్యములో జవాబులు రాయండి :** | **7 × 1 = 7** |
| 11. | బ్రహ్మపుత్రి ఎవరు ?<br>**జవాబు :**<br>బ్రహ్మపుత్రి పంపాదేవి. | |
| 12. | కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది ?<br>**జవాబు :**<br>కుంతీదేవి మహాపరాక్రమవంతులైన కుమారులను కన్నది. | |
| 13. | సర్వ సద్గుణాలలో శ్రేష్టమైనది ఏది ?<br>**జవాబు :**<br>సర్వ సద్గుణాలలో శ్రేష్టమైనది 'మితవ్యయం'. | |
| 14. | హాట్‌మేల్ అధినేత ఎవరు ?<br>**జవాబు :**<br>హాట్‌మేల్ అధినేత సత్ బీర్ భాటియా. | |
| 15. | ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది ?<br>**జవాబు :**<br>యువత మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది. | |
| 16. | తల్లిదండ్రుల సేవకొరకు తన జీవితాన్నే అంకితం చేసిన వ్యక్తి ఎవరు ?<br>**జవాబు :**<br>తల్లిదండ్రుల సేవకొరకు తన జీవితాన్నే అంకితం చేసిన వ్యక్తి శ్రవణకుమారుడు. | |
| 17. | కన్నడంలో సామెతను ఏమంటారు ?<br>**జవాబు :**<br>కన్నడంలో సామెతను 'గాదె' లేక 'నాణ్ణుడి' అని అంటారు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| **IV.** | **మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :** | **10 × 2 = 20** |
| 18. | ఏ, యే విషయాలలో మితవ్యయాన్ని పాటించాలి ?<br>***జవాబు :***<br>1. ధనము, 2. ఆహారము, 3. వస్త్రము, 4. విశ్రాంతి, 5. సమయము, 6. శక్తి, 7. భాషణము (వాక్కు), 8. భూషణము ఈ ఎనిమిది విషయములందు మితవ్యయాన్ని పాటించాలి. | |
| 19. | స్వయం ఉపాధిలోని దశలెన్ని ? అవి ఏవి ?<br>***జవాబు :***<br>స్వయం ఉపాధిలోని మూడు దశలు కవులు.<br>అవి : 1. ఆదాయ ఉత్పత్తి<br>2. సొంత ఉద్యోగం<br>3. వాణిజ్య విధానం | |
| 20. | ఉత్తరోత్తర బలీయాలేవి ?<br>***జవాబు :***<br>బాహ్య శరీరం, అంతఃశరీరం, బుద్ధి, మనస్సు, ఆత్మ అనేవి ఉత్తరోత్తర బలీయాలు. | |
| 21. | అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?<br>***జవాబు :***<br>ప్రపంచంలో ఎంతో మంది సామెతల్ని సేకరించి, సంకలనాలను ప్రచురించారు. గ్రీకు సామెతల్ని సేకరించిన అరిస్టాటిల్ ప్రపంచంలోనే మొట్టమొదటి శాస్త్రీయ సంకలనకారుడని ప్రఖ్యాతి చెందాడు. | |
| 22. | వృద్ధ మాతాపితలున్న ఇల్లు ఎలా వర్ధిల్లుతోంది ?<br>***జవాబు :***<br>వృద్ధ మాతాపితలున్న ఇల్లు నిండుకుండలా. పాలవెల్లిలా వారి బోసి నవ్వుల ఆశీస్సులతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందనడంలో సందేహం లేదు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 23. | తెనాలి రామలింగనికి గల కవితా లక్షణాలేమిటి ?<br>***జవాబు :***<br>సంస్కృతము తెలుంగుగను, తెలుగును సంస్కృతముగను చేయగల సమర్థత గల చతురమతిని. ఆశువు నందు కరము మేటిని. శైవ, వైష్ణవ పురాణావళి, నానార్థములన్న నాకు కరతలామలకములు అని తెనాలి రామలింగడు తెలిపాడు. | |
| 24. | రామాయణానికి, ఆనెగొందికి సంబంధమేమి ?<br>***జవాబు :***<br>పవిత్రమైన రామాయణ కాలంలో 'ఆనెగొందియే కిష్కింధ' అనే పేరుతో వర్ధిల్లింది. ఈ పరిసరాలు రామలక్ష్మణులు, వాలి, రావణుడు మొదలైన వారి పాదముద్రలతో ఒప్పారినవి. | |
| 25. | ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి ?<br>***జవాబు :***<br>చీకట్లు నల్లని కాంతులతో భూమి మీద అడుగు పెట్టాయి నిశ అనే స్త్రీ భుజాల మీద ఎక్కి శిరస్సు మీద నిలబడి, నక్షత్రాలనే స్త్రీల చెక్కిళ్ళను స్పర్శించి ఆకాశంలోకి పాకి, చంద్రుని తాకి, కొండలలోకిదూకి, కోట ప్రాకారాలపై ప్రాకి మెల్లగా భూమి మీద చీకట్లు అడుగు పెట్టాయి. | |
| 26. | కర్ణుడు ఎలాంటి అనుభూతిని పొందాడు ?<br>***జవాబు :***<br>తన హృదయం ఒక కొండ వాగువలె వేగంగా ప్రవహింపగా, పొంగిపోయి, కర్ణుడు ఆనందమనే సమాధిలో ప్రశాంతమైన మనస్సుతో ఆ మధురక్షణంలో శాశ్వతమైన అపారమైన అనుభూతిని పొందాడు. | |
| 27. | కణ్వుడు ఎలాంటి తపస్వి ? ఆయన ఏ పాశాన్ని తెంచుకోలేక పోయాడు ?<br>***జవాబు :***<br>కణ్వుడు ఇంద్రియాలను జయించిన తపస్వి. ఆయన శకుంతల మీద ఉన్న ప్రేమ అనెడి పాశాన్ని తెంచుకోలేక పోయాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| V. | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | **2 × 3 = 6** |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 28. | ఎఱ్ఱాప్రెగ్గడ<br>*జవాబు :*<br>*కాలము :* 14 వ శతాబ్దమువాడు<br>*రచనలు :* రామాయణం, నృసింహపురాణం, హరివంశం, మహాభారతంలో అరణ్య పర్వశేషం.<br>*బిరుదులు :* శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు<br>*విశేషాంశాలు :* కవిత్రయంలో చివరివాడు. | |
| 29. | శ్రీదేవులపల్లి రామానుజరావు<br>*జవాబు :*<br>*కాలము :* 26. 08, 1917-1984<br>*జన్మస్థలం :* వరంగల్లు<br>*రచనలు :* పచ్చతోరణం, నవ్య కవితా నీరాజనం, వ్యాస మంజూష మొదలైన రచనలు.<br>*విశేషాలు :* సురవరం ప్రతాపరెడ్డిగారి గోల్కొండ పత్రికా సంపాదకులుగా పని చేశారు. | |
| VI. | **పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము :** | **1 × 3 = 3** |
| 30. | వారిజనేత్ర యేనిపుడు వచ్చుచునుండి యలౌకికాద్భుతా<br>*జవాబు :* | |

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| వారిజ | నేత్రయే | నిపుడు | వచ్చుచు | నుండియ | లౌకికా | ద్భుతా |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | లక్షణములు :<br>1) పై పాదమునందు వరుసగా భ, ర, న, భ, భ, ర, వ అను గణములున్నవి.<br>2) ప్రతి పాదమునందు 20 అక్షరములు గలవు.<br>3) 1-10 వ అక్షరములకు యతి మైత్రి కలదు.<br>4) ప్రాస నియమము కలదు.<br>5) పై పాదము ఉత్పలమాలకు చెందినది. | |
| **VII.** | **కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** | **1 × 3 = 3** |
| 31. | ఓ కృష్ణా! నీ కీర్తి హంస వలె ఆకాశగంగ యందు విహరించుచున్నది.<br>***జవాబు :***<br>1) ఉపమేయం : కృష్ణుని కీర్తి<br>2) ఉపమానం : హంస<br>3) ఉపమావాచకం : వలె<br>4) సమానధర్మం : ఆకాశగంగ యందు విహరించుచున్నది<br>ఉపమాన ఉపమేయములకు చక్కని పోలికను వర్ణించుట వలన ఇది ఉపమాలంకారమగును. | |
| **VIII.** | **ఏదేని ఒక సామెతలను వివరించడం :** | **1 × 3 = 3** |
| 32. | అనువుగానిచోట అధికులమనరాదు.<br>***లేదా***<br>తప్పు లెన్నువారు తమ తప్పులెరుగరు.<br>***జవాబు :*** | |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| IX. | సందర్భములను వివరించండి : | 6 × 3 = 18 |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | పటుదుష్టభాషల వర్జింపవలదు.<br>**జవాబు :**<br>*పరిచయం :* పై వాక్యాన్ని గోన బుద్ధారెడ్డి రంచించిన 'త్రిజటా స్వప్నం' పాఠంలోనిది.<br>*సందర్భం :* త్రిజట తన కల గురించి రాక్షసస్త్రీలకు తెలియజేయు సందర్భంలోనిది.<br>*వివరణ :* రావణుని మరణం, రఘురాముని విజయం ఏ విధంగా చూచినా జరగటం తథ్యం. అందువల్లన మీరు సీతమ్మను కఠినమైన మాటలతో బాధపెట్టకండి. తొలగిపొండి అని త్రిజట పలుకుటయే దీని భావం. | |
| 34. | మీరెల్ల నా చేతిలోని వార చెప్పనేల ?<br>**జవాబు :**<br>*పరిచయం :* పై వాక్యాన్ని పింగళిసూరన రచించిన 'విన్నపం' పాఠంలోనిది.<br>*సందర్భం :* వజ్రనాభుడు ఇంద్రునితో పలికిన సందర్భంలోనిది.<br>*వివరణ :* రాజ్యాన్ని వదిలి నీవెక్కడికైనా వెళ్ళి పొమ్మని వజ్రనాభుడు ఇంద్రుని హెచ్చరించాడు. అలా చేయక పోతే ఇదిగో వీరంతా నా చేతిలోని మనుషులు ఇప్పుడే నిను చంపగలనని అన్నాడు. | |
| 35. | ఎటుల వన్నియ దెచ్చెదొ నాకు పుత్రికా.<br>**జవాబు :**<br>*పరిచయం :* పై వాక్యాన్ని పిల్లల మర్రి పినవీరభద్రుడు రచించిన 'మమకారం' పాఠంలోనిది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | *సందర్భం :* కణ్వుడు శకుంతలను ఉద్దేశించి పలుకుతున్న సందర్భంలోనిది. | |
| | *వివరణ :* నా మీద నీకు ఉన్న ప్రేమను అత్తారింటిలోని పెద్దల వైపు చూపుము, ఇక్కడి ముని కన్యలపై నిలిపిన ప్రేమను అక్కడి బంధువుల స్త్రీల పైన చూపుము. ఇష్టాగోష్ఠి సందర్భాలలో ఇక్కడి విషయాల ప్రస్తావన చేయక, నిత్యం నీ భర్త సేవలో మునిగి పోయి నాకు ఎలా కీర్తి తెస్తావో! అని శకుంతలతో కణ్వుడు అన్నాడు. | |
| 36. | పుట్టి బుద్ధి ఎరిగిన నాటి నుండి కలలు కనింది.<br>***జవాబు :***<br>*పరిచయం :* పై వాక్యము 'కల్పనా చావ్లా' పాఠంలోనిది. | |
| | *సందర్భం :* కల్పనా చావ్లా బాల్యదశను గూర్చి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది. | |
| | *వివరణ :* కల్పనా చావ్లా ఆకాశపు రహస్యాలను అవగతం చేసుకోవాలని గగనగామియై గ్రహాంతరయానం చేసి గ్రహాల గుట్టుమట్లు రట్టు చేయాలని, ఆకాశపుటంచులు తాకాలని పుట్టి బుద్ధి ఎరిగిన నాటి నుండి కలలు కనింది. | |
| 37. | కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది.<br>***జవాబు :***<br>*పరిచయం :* పై వాక్యం డా. చంద్రశేఖర కంబార పాఠంలోనిది. | |
| | *సందర్భం :* చంద్రశేఖర కంబార బాల్యమును గూర్చి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది. | |
| | *వివరణ :* కంబారగారి చిన్నతనంలో తల్లినోట విన్న జానపద గీతాలు, ఊళ్ళో ప్రదర్శించే బయలాటలు, సంగ్యాబాళ్యడప్పులాట, లావణిగీతాల ఆలాపన, కంబార మనస్సులో చెరగని ముద్ర వేశాయి. ఇలాంటి స్వచ్ఛమైన, సమృద్ధమైన గ్రామీణ వాతావరణం కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 38. | గుణములే పూజాస్థానములు ప్రభూ!<br>*జవాబు :*<br>పరిచయం : పై వాక్యాన్ని డా. అంతటి నరసింహం రచించిన 'భువనవిజయం' పాఠంలోనిది.<br>సందర్భం : అప్పాజీ శ్రీకృష్ణదేవరాయలతో పలికిన సందర్భంలోనిది.<br>వివరణ : వీరమనాయుడు ఈ శరీరము మాత్రమే తన తండ్రి నుండి వచ్చిందనగా అప్పాజీ గుణములే పూజా స్థానములు ప్రభూ అని తెలిపెను. | |
| **X.** | **పద్య సారాంశమును రాయడం :** | **1 × 4 = 4** |
| 39. | ఓహో, కృషీవల! ఓ కష్టజీవి<br>జీవాలు సంసృష్టిజెందు నీ కృషిని,<br>లోకాలు జీవించు నీ కష్టమందు<br>అన్నదాతవు నీవు అన్నమే నీవు!<br>*జవాబు :*<br>ఓ కర్షకా! నీ కృషితో ప్రాణులు జీవం పోసు కుంటాయి. లోకాలు జీవించడానికి నీకష్టమే కారణం. నీవు కేవలం అన్నదాతవేకాదు, సాక్షాత్తు అన్నమే నీవు. | |
| **XI.** | క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :<br>ప్రతి పాదమునకు<br>నాలుగు పాదములకు | **1 × 4 = 4**<br>1 మార్కు<br>4 మార్కులు |
| 40. | చదువది యెంత ................................................<br>...............................................................<br>...............................................................<br>................................ పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!<br>*లేదా* | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | భూషలుగావు ..................................................<br>.......................................................................<br>.......................................................................<br>........................................ నశియించునన్నియున్.<br>**జవాబు :**<br>చదువదియెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా<br>చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం<br>బదునుగ మంచికూర నలపాకము చేసిననైననందు నిం<br>పొదవెడునుప్పు లేక రుచి పుట్టఁగ నేర్చునటయ్య భాస్కరా!<br>**లేదా**<br>భూషలుగావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్<br>భూషితకేశపాశమృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్<br>భూషలుగావు పూరుషుని భూషితు జేయుఁబవిత్రవాణి, వా<br>గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించునన్నియున్. | |
| **XII.** | ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం :<br>విషయానికి<br>భాషాశైలికి<br>మొత్తం | **2 × 4 = 8**<br>3 మార్కులు<br>1 మార్కు<br>4 మార్కులు |
| 41. | భీమున్ని చంపడానికి దుర్యోధనుడు చేసిన ప్రయత్నాలను వివరించండి.<br>**లేదా**<br>నాగలోకంలో భీమునికి కలిగిన సత్కార్యాన్ని వివరించండి.<br>**జవాబు :**<br>ఒక నాడు, వనభోజనోత్సవమొకటి కల్పించి, అందు దుర్యోధనుడే స్వయంగా అందరికి వడ్డించి వినోద ప్రసంగములతో ఎల్ల వారి మనసులను ఉల్లాసము కల్పించుచు భీముని, మంచి మాటలతో ఉబ్బించుచు ఊరించుచు, కాలకూటము కలిపిన | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | అన్నము అతనికి వడ్డించినాడు. అతడాకంఠముగా భుజించినాడు. అది రాత్రి వేళ భోజనానంతరము భీముడొక మూల పరుండి, విష ప్రభావము వలన మృతప్రాయుడైనాడు. అది కనిపెట్టి దుర్యోధనుడతని కాళ్ళు చేతులు కట్టించి గంగలో విసిరి వేయించినాడు. అంతటితో భీముని వలన పీడ విఱుగడమైనదని సంతోషించినాడు. కాని ఆ సంతోషముళక్కియేయైనది. | |
| | ***లేదా*** | |
| | గంగలో పడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విషనాగులు భీముని కాటువేసినవి. ఆ కాటు వలన అతని ఉదరములోని విషము విరిగిపోయినది. భీముడు బంధములు త్రెంపుకొన్నాడు. ఇంతలో ఆర్యకుడను నాగముఖ్యుడచటికి వచ్చినాడు. అతడు కుంతీ తండ్రియైన శూరసేనుని తాత. అతడు భీమునెక్కువగా ఆదరించి సర్వవిషహరమును, బలకరమునునైన రసమొకటి యిచ్చి, త్రావించినాడు. నాగరాజయిన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపించినాడు. | |
| 42. | 'వాత్సల్యం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి. | |
| | ***లేదా*** | |
| | ఆవు తనదూడకు చెప్పిన హితవచనాలేవి ? | |
| | ***జవాబు :*** | |
| | అడవిలో గడ్డిమేస్తున్న ఆవును చంపడానికి పులి వస్తుంది. అప్పుడు ఆవు నా బిడ్డకు పాలిచ్చి వస్తానని వేడకొన్నది. పులి నుండి అనుమతి తీసుకొని తన బిడ్డకు పాలు ఇవ్వడానికి పరుగెడుతూ ఇంటికి చేరుకొన్నది. ఆవు దూడకు పాలు ఇస్తూ ఇలా ఆలోచించెను. తాను పులికి ఆహారమైతే తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని ఆందోళన చెందెను. ఆ ధేనువు బిడ్డతో ఇలా అన్నది. ఓ నాయనా! నిన్నుకని ఇన్ని దినాలుగా పాలిచ్చి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | పెంచాను. నీకు నాకు ఈ దినంతో ఋణం తీరిపోయింది. ఇకపై నన్ను ఎప్పుడు గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశలు వదులుకో. పొలంలో ఒంటరిగా తిరగాడవద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడి వెళ్ళవద్దు. గుంపులో దూరి కలబడ వద్దు అని ఆవు దూడకు కొన్ని హిత వచనాలు పలికింది.<br>తల్లి మాటలు విని దూడ అమ్మా! ఇది ఏమి ? ఇలా మాట్లాడుతున్నావు అని అడగగా ఆవు తనకు పులికి మధ్య జరిగిన వృత్తాంతాన్ని దూడకు చెప్పింది. అది విని దూడ బాధ పడి కన్నీటి ధారతో గడగడావణికింది. అమ్మా! నీవెక్కడికి పోతావు ? నన్ను వదిలి పులికి ఆహారంగా వెళ్తావా! సరే నీవు లేని ఈ బ్రతుకు నాకెందుకని వాపోయింది. అప్పుడు ఆవు దూడకు తన చల్లని మాటలతో నచ్చ జెప్పి దూడను అక్కడే ఉండేలా చేసి, పులికి ఆహారంగా ఆవు అడవికి వెళ్ళింది.<br>***లేదా***<br>అడవిలో గడ్డిమేస్తున్న ఆవును చంపడానికి పులి వస్తుంది. అప్పుడు ఆవునా బిడ్డకు పాలిచ్చి వస్తానని వేడుకొనగా పులి అనుమతి ఇచ్చింది. ఆవు పరుగెడుకుంటూ తన బిడ్డ దగ్గరకు పాలు ఇవ్వడానికి వచ్చింది.<br>తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని ఆందోళన చెందింది. బిడ్డతో ఓ నాయనా! నిన్ను కని ఇన్ని దినాలుగా పాలు ఇచ్చి పెంచాను ఈ దినంతో నీకు నాకు ఋణం తీరిపోయింది. ఇకపై నన్ను ఎప్పుడు గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశలు వదులుకో. పొలంలో ఒంటరిగా తిరగాడ వద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడి పోవద్దు. గుంపులో కలబడవద్దు. నూతుల దరులలోను. లోతైన చోట్లు ఎంత లేతగడ్డి ఉన్నా ఆశతో దాన్ని మేయడానికి వెళ్ళవదు. అపాయకరమైన జీవులున్న నీటిని తాగటానికి వెళ్ళకు. తామర తూడులోని దారం, | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | గడ్డి పోచ, దూది. భూమిపై ఎగిసిన ధూళి ఎంతో తేలిక. అలాగే తల్లి లేని బిడ్డడన్న చాలా తేలిక అని హితవచనాలు పలికింది. | |
| **XIII.** | **అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం : (ప్రతి జవాబుకు 2 మార్కులు)** | **1 × 4 = 4 ( 2 + 2 )** |
| 43. | ఆధునికాంధ్ర కవులలో వాసికెక్కినవారు విశ్వనాథ సత్యనారాయణగారు. వీరు సంస్కృతాంధ్ర, ఆంగ్ల భాషలలో మంచి పండితుడు. ఆంధ్ర వాఙ్మయమున వీరు చేపట్టని ప్రక్రియ లేదు. ''రామాయణ కల్పవృక్షము'' రాసి మహాకవి అయ్యాడు. 'వేయి పడగలు' నవలను రాసి నవలాకారుడు అయ్యాడు. ముగ్గురు బిచ్చగాంఢ్రు రాసి కథకులయ్యారు. గేయ కవిత అయిన కిన్నెర సాని పాటలు రాశాడు. నాటక కర్తగా నర్తనశాల నాటకము గాక మిగిలిన నాటకములు కూడా రాశాడు. వీరు తెలుగులో తొలి సారిగా జ్ఞానపీఠ ప్రశస్తిని పొందిన తెలుగు కవి.<br>*ప్రశ్నలు :*<br>అ) విశ్వనాథ సత్యనారాయణ ఏ కావ్యాన్ని రాసి మహా కవి అయ్యాడు ?<br>ఆ) తెలుగులో తొలిసారిగా జ్ఞానపీఠ ప్రశస్థిని పొందినదెవరు ?<br>***జవాబు :***<br>అ) విశ్వనాథ సత్యనారాయణ ''రామాయణ కల్పవృక్షం'' రాసి మహాకవి అయ్యాడు.<br>ఆ) తెలుగులో తొలి సారిగా జ్ఞానపీఠ ప్రశస్థిని పొందినవారు విశ్వనాథ సత్యనారాయణగారు. | |
| **XIV.** | ***ఒకదానికి లేఖ రాయడం :*** | **1 × 5 = 5** |
| 44. | మీ వీధిలో చెత్తకుండీలను ఏర్పాటు చేయమని కోరుతూ మున్సిపల్ శాఖాధికారిగారికి ఒక లేఖ వ్రాయుము.<br>***లేదా***<br>మీ పుట్టిన రోజుకు మిత్రున్ని ఆహ్వానిస్తూ లేఖ వ్రాయుము. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | ***జవాబు :*** | |
| | స్థలం, తేదీ, సంబోధన | 1 మార్కు |
| | విషయానికి | 2 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | చిరునామ | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |
| **XV.** | **ఒక వ్యాసమును రాయడం :** | **1 × 5 = 5** |
| 45. | కంప్యూటర్<br>***లేదా***<br>విద్యార్థులు – క్రమశిక్షణ | |
| | ***జవాబు :*** | |
| | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | విషయానికి | 3 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |